రెవెన్యూ ఉద్యోగుల కన్వెన్షన్ భవనం ప్రారంభం

కలెక్టర్ కృతిక శుక్లా

అమరావతి, జూన్ 25 (తెలుగుప్రభ): నరసరావుపేట పట్టణంలో గురువారం ఉదయం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్మించిన రెవెన్యూ ఉద్యోగుల కన్వెన్షన్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, డీఆర్వో అద్దెయ్య, ఆర్డీవో బాలకృష్ణ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ ఉద్యోగుల కోసం పల్నాడు జిల్లాలో భవనం అందుబాటులోకి రావడంపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది తమ వ్యక్తిగత, అధికారిక వేడుకల కోసం భవనం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. వీలైనంత తొందరలో భవనానికి అనుబంధంగా మరికొన్ని గదులు నిర్మాణాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఎస్ఐఆర్‌లో నిర్లక్ష్యానికి తావులేదు

అద్దంకి ఆర్డీఓ విజయ జ్యోతి

ఎన్నికల జాబితా శుద్ధీకరణ సాధన లక్ష్యం

అమరావతి, జూన్ 25 (తెలుగుప్రభ): కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని అద్దంకి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) విజయజ్యోతి హెచ్చరించారు. ఎన్నికల జాబితాల సమగ్ర శుద్ధీకరణ, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో నమోదు చేయడం, అనర్హులను తొలగించడం వంటి కీలక లక్ష్యాలతో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండలం పురోగతిని పరిశీలించేందుకు గురువారం ఆమె మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడిన ఆర్డీఓ విజయజ్యోతి, ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించిన సమీక్షలో ప్రకాశం జిల్లాలో సంతమాగులూరు మండలం పనితీరు ఆశించిన స్థాయిలో లేదని గుర్తించబడిందని తెలిపారు. ఎన్నికల జాబితాలో ఇప్పటికే నమోదైన ప్రతి ఓటరికి సంబంధించిన గణన ఫారాలను క్షేత్రస్థాయిలో సేకరించి, శుక్రవారం సాయంత్రానికి వంద శాతం పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ లక్ష్య సాధనలో ఎలాంటి జాప్యానికి అవకాశం లేదని, జిల్లా కలెక్టర్ రాజా బాబు కూడా వెనుకబడిన సిబ్బందిపై నేరుగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు.

లక్ష్యం చేరుకునే వరకు సెలవుల రద్దు

ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే వరకు విధుల్లో ఉన్న సిబ్బందికి ఆది వారాలు, పండుగలు సహా అన్ని రకాల సెలవులు రద్దు చేసినట్లు ఆర్డీఓ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతకు భంగం కలిగించే చర్యలను సహించబోమని, తమకు బదులుగా ఇతరులను విధులకు పంపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అటువంటి ఘటనలు గుర్తించినట్లయితే సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారదర్శక ఎన్నికల వ్యవస్థే లక్ష్యం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలక పత్రంగా నిలుస్తుందని, అందువల్ల ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం ఎన్నికల సిబ్బంది బాధ్యత అని ఆర్డీఓ విజయజ్యోతి పేర్కొన్నారు.

ఓటరు జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ఆమె సూచించారు. సంతమాగులూరు తహసిల్దార్ కార్యాలయం నుంచి వెనుకబడిన బూత్ లెవల్ అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి, పనితీరు మెరుగుపర్చేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె. రవిబాబు, ఆర్ఐ రామారావు, ఆర్డీఓ కార్యాలయ ఏ గ్రేడ్ డిప్యూటీ తహసిల్దార్ మస్తాన్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకత మరియు ప్రజాస్వామ్య బలోపేతానికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కీలకమని, ఈ ప్రక్రియను విజయవంతం చేయడంలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్డీఓ విజయజ్యోతి పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ

అమరావతి, జూన్ 25 (తెలుగుప్రభ): పల్నాడు జిల్లాలోని గుర్తింపు పొందిన (అక్రిడిటేటెడ్) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం పల్నాడు జిల్లా కమిటీ ఇచ్చిన వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఆమె, జూన్ 25న ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 2026–2027 విద్యా సంవత్సరానికి గాను, మానవతా దృక్పథంతో ఈ ఫీజు రాయితీని తప్పనిసరిగా అమలు చేయాలని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్లను కోరారు. ఈ ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి తో పాటు జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులందరికీ కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి

కలెక్టరు కె.వెట్రిసెల్వి

అమరావతి, జూన్ 25 (తెలుగుప్రభ): మాదకద్రవ్యాల జోలికి వెళితే భవిష్యత్తు అందకరమయమని, యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం మాదక ద్రవ్యాలు నిరోధక జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ పాల్గొన్నారు ...ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్ద కునేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు జోలికి వెళ్ళితే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మన జిల్లాను మార్చడానికి అందరి బాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. యువత మాదకద్రవ్యాలు జోలికి పోకుండా చూడవలసిన గురుతరమైన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలతో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవనని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు కలిగి ఉన్నా, వినియోగం, రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలకు, పాస్ పోర్ట్ ల జారీకి అనర్హతతో పాటు శాశ్వత క్రిమినల్ రికార్డు కలిగి ఉంటారని, భవిష్యత్తు మొత్తం అంధకారం అవుతుందన్నారు. ప్రతీ పాఠశాల, కళాశాలల్లోను మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేసే పోస్టర్ల ద్వారా క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ప్రధానకూడళ్లలో ఫ్లెక్స్ లు ఏర్పాటుచేయాలని, ఆర్టీసీ బస్సులు, పాఠశాలలు, కళాశాలల్లో పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై, పోక్సో చట్టంపై పాఠశాల స్థాయిలో క్విజ్ వంటి పోటీలు నిర్వహించి మరింత అవగాహన పెంచాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు సేవిస్తున్నా, సరఫరా, రవాణాదారుల సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోనుచేసి సమాచారం అందించవచ్చన్నారు. ఇటువంటి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి డిఅడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించడం జరుగు తుందన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించకుండా ఔషధ దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. ట్రైన్లు, రవాణా వాహనాలు ద్వారా గంజాయి, డ్రగ్స్ రవాణాని నియంత్రించేందుకు గట్టి నిఘా పెట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ పిల్లలు డ్రగ్స్ మత్తుపదార్థాలు అలవాటు కాకుండా అధికార యంత్రాంగంతో పాటు తల్లితండ్రులు కూడా బాధ్యతలు తీసుకోవాలన్నారు. మన పిల్లల ప్రవర్తన ఎలా ఉంటుందని ఎప్పటి కప్పుడు పరిశీలించుకుని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. మన పిల్లలు స్నేహాలు, నడవడిక, చదువు పట్ల శ్రద్ధ ఏలా ఉందని పరిశీలన చేసుకోవాలన్నారు. చెడు స్నేహాలు వల్ల పిల్లలు దొంగతనాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడతారని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎక్కువ దృష్టి పెట్టాలని కోరారు. నేషనల్ డెడికేషన్ హెల్ప్ లైను నెంబరు 14446, ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972 సంప్రదించాలని, ఫోన్ చేసిన తక్షణం టీమ్లు క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొలి దశలోనే జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను అతిసులువుగా తప్పించ వచ్చునని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ వై. ప్రసాదరావు, జిల్లా ఉప రవాణా కమీషనరు యస్.కె.కరీం, ఆర్ అండ్ బి శాఖ యస్ఇ కె.విజయ రత్నం, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.యు.శోభ, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు, విభిన్న ప్రతిభా వంతులు శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, ఎన్టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, జిల్లా ప్రజా రవాణాధికారి షబ్నమ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడి వై.విశ్వమోహన్ రెడ్డి, డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, ఈగిల్ టీమ్ ఇంచార్జి బి.ఉదయ భాస్కర్, డీసీపీఓ సూర్యచక్రవేణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8-(1)

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద **IIFL హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) (IIFL-HFL) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో రూల్ 3 కలిపి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మొత్తాన్ని తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేశారు, దిగువ సంతకందారు చెప్పిన నిబంధనలలోని సెక్షన్ 13(4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా IIFL HFL వారికి ఛార్జికి లోబడి ఉంటాయి. "చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. రుణగ్రహీత "IIFL HFL" యొక్క బకాయిలను అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, అమ్మకం లేదా బిడీ కోసం నిర్ధయించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా క్లియర్ చేస్తే, సెక్యూర్డ్ ఆస్తులను "IIFL HFL" విక్రయించదు లేదా బిడీ చేయదు మరియు సెక్యూర్డ్ ఆస్తుల బిడీ లేదా అమ్మకం కోసం "IIFL HFL" తదుపరి చర్య తీసుకోదు.

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత (లు) పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	రావల్సిన బకాయి మొత్తం (రూ.)	డిమాండ్ నోటీస్ తేది	స్వాధీనత తేది
శ్రీమతి దోరి అనిత, శ్రీ దోరి అజయ్ కుమార్, షేక్ అబ్దుల్లాఫోర్ మిల్ (ప్రాస్పెక్ట్ నం.IL10566561)	సర్వే నం. 41-2, ఫ్లాట్ నం. ఎల్1-125, పట్టా నం.కెఆర్ఐ00762136, చల్లపల్లి, నారాయణ నగర్ దగ్గర, కృష్ణా జిల్లా,ఆంధ్రప్రదేశ్, భారతదేశం, 521126 లోని యావదాస్తి. ఆస్తి రకం:ఆస్తి విస్తీర్ణం: 654 చదరపు అడుగులు. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం. 95, దక్షిణం: బజార్, తూర్పు: బజార్, పడమర: ఫ్లాట్ నం. 126	రూ. 2,99,318/- (రూపాయలు రెండు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల పద్దెనిమిది మాత్రమే)	09/03/2026	22/06/2026
శ్రీమతి నాగులు మద్దెల, శ్రీ మద్దెల రాములు, శ్రీ మద్దెల శ్రీను, నాగులు ట్రైలర్స్ (ప్రాస్పెక్ట్ నం.IL10833296)	అర్ఎస్ నం: 29, ఫ్లాట్ నం: 105, మర్రిపాలెం, నాగాయలంక, జగన్ అన్న కాలనీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం,521120 లోని యావదాస్తి. ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం: ఆస్తి విస్తీర్ణం: 654 చదరపు అడుగులు. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం. 114, తూర్పు:ఫ్లాట్ నం. 106, పడమర: ఫ్లాట్ నం. 104	రూ. 3,37,054/- (రూపాయలు మూడు లక్షల ముప్పై ఏడు వేల యాభై నాలుగు మాత్రమే)	09/03/2026	22/06/2026
శ్రీమతి రామలక్ష్మి కొట్టి, ట్రైలర్స్ డ్రైస్-మేకర్స్ ఫ్రిలియర్స్ అండ్ హాటర్స్ (ప్రాస్పెక్ట్ నం.IL10593771)	ఎస్ ఆర్ నం. 339, ఫ్లాట్ నం. 153, పట్టా నం.ఇజిడి00260901, వెమ్ములపల్లి, మందపేట, దుర్గమ్మ ఆలయం దగ్గర, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్, భారతదేశం, 533308 లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో:ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం, ఆస్తి విస్తీర్ణం: 610, సరిహద్దులు:ఉత్తరం: ఫ్లాట్ నం. 152, దక్షిణం: ఫ్లాట్ నం. 154, తూర్పు: రోడ్డు పడమర: ఫ్లాట్ నం. 113	రూ. 2,91,277/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఒకవేల రెండు వందల డెబ్బై ఏడు మాత్రమే)	09/03/2026	22/06/2026
శ్రీమతి కోరుకొండ అనురాధ, శ్రీ కోరుకొండ సుధీర్‌కుమార్, అనురాధ కారీస్ (ప్రాస్పెక్ట్ నం.IL10483652)	ఫ్లాట్ నం. 178, సర్వే నం. 372-2ఎ, 378-2,4, 379-1బి & 404 1ఎ 1బి 405-3, 406-బి, అవనిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం,కృష్ణా జిల్లా, ఏపి 521121 లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: నిర్మిత ప్రాంతం, ఆస్తి విస్తీర్ణం: 350, సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం.197, తూర్పు: ఫ్లాట్ నం. 177 పడమర: ఫ్లాట్ నం. 179	రూ. 2,83,657.00/- (రూపాయలు రెండు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల ఏభై ఏడు మాత్రమే)	10/02/2026	22/06/2026
శ్రీ వెంకట ముత్యాలరావు కొవ్వూరు, కుమారి కొవ్వూరు వెంకట రమణ, శ్రీమతి కొవ్వూరు పద్మ. (ప్రాస్పెక్ట్ నంబర్ IL10649314)	ఫ్లాట్ నం. ఎస్3, రెండవ అంతస్తు, డోర్ నం.20-463/79,సర్వే నం.401/2, రాజమహేంద్రవరం గ్రామం, రాజమహేంద్రవరం మున్సిపాలిటీ, తూర్పు గోదావరి జిల్లా, ఏపి-533125 లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో):ఆస్తి రకం: భూమి విస్తీర్ణం, కార్పెట్ విస్తీర్ణం, నిర్మిత విస్తీర్ణం; ఆస్తి విస్తీర్ణం:144.00, 240.00, 300.00; సరిహద్దులు: ఉత్తరం: టెక్నికల్ రిపోర్ట్ మరియు టైటిల్ డాక్యుమెంట్స్ ప్రకారం, దక్షిణం: టెక్నికల్ రిపోర్ట్ మరియు టైటిల్ డాక్యుమెంట్స్ ప్రకారం, తూర్పు: టెక్నికల్ రిపోర్ట్ మరియు టైటిల్ డాక్యుమెంట్స్ ప్రకారం, పడమర:టెక్నికల్ రిపోర్ట్ మరియు టైటిల్ డాక్యుమెంట్స్ ప్రకారం	రూ. 3,46,361/- (రూపాయలు మూడు లక్షల నలభై ఆరు వేలమూడు వందల అరవై ఒకటి మాత్రమే)	08/08/2025	22/06/2026
శ్రీమతి లక్ష్మీదేవి సేలమంతుల, శ్రీ. సేలమంతుల రాంబాబు, (శ్రీలక్ష్మీ దేవి లేడీస్ ట్రైలర్స్) (ప్రాస్పెక్ట్ నం. IL10721644)	ఫ్లాట్ నెం. టి8, బ్లాక్ ఎ19, 3వ ఫ్లోర్, సర్వే నెం.781, మండపేట మండలం, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్, 533308 లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం, ఆస్తి విస్తీర్ణం: 300 సరిహద్దులు: ఉత్తరం: భాళీ స్థలం, దక్షిణం: టిఎఫ్7, తూర్పు: భాళీ స్థలం, పడమర: ఉమ్మడి కారిడార్	రూ.3,07,358/- (రూపాయలు మూడు లక్షల ఏడు వేల మూడు వందల యాభై ఎనిమిది మాత్రమే)	09/03/2026	22/06/2026
శ్రీ పెంకె వీర వెంకట సత్యనారాయణ, శ్రీమతి పెంకె వెంకట లక్ష్మి, డ్రైవర్ సర్వీస్, (ప్రాస్పెక్ట్ నం. IL10742115)	సర్వే నం. 357, ఫ్లాట్ నం. 470, వేమూల పల్లి, మండపేట, మండపేట, దుర్గా ఆలయం దగ్గర, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్, భారతదేశం, 533308 లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం, ఆస్తి విస్తీర్ణం: 610. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం:ఫ్లాట్ నం. 487, తూర్పు: ఫ్లాట్ నం. 469, పడమర: ఫ్లాట్ నం. 471.	రూ.2,95,278/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఐదువేల రెండు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)	09/03/2026	22/06/2026
శ్రీ ఆనంద్ కుమార్ రాయపూడి, కుమారి రాయపూడి అమ్ములు, కుమారి రాయపూడి సులోచన, శ్రీ రాయపూడి పెద బ్రహ్మయ్య, ఆనంద్ కుమార్ డైరీ ఫార్మ్ (ప్రాస్పెక్ట్ నం. IL10670109)	ఇంటి నం: 1-54, సర్వే నం: 104-2, చిలమకూరుగ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523226 లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: భూమి విస్తీర్ణం, కార్పెట్ విస్తీర్ణం,నిర్మిత విస్తీర్ణం, ఆస్తి విస్తీర్ణం: 1272, 780.00, 881.00 సరిహద్దులు: ఉత్తరం: ఆర్. చిన్న బ్రహ్మయ్య ఇల్లు, దక్షిణం: జి. ప్రభాకర్ ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు	రూ. 8,17,446/- (రూపాయలు ఎనిమిది లక్షల పదిహేడు వేల నాలుగు వందల నలభై ఆరు మాత్రమే)	28/07/2025	23/06/2026

తదుపరి వివరాల కొరకు **బ్రాంచ్ కార్యాలయం:** 2వ అంతస్తు, చంద్ ఇంపీరియల్ ప్లాజా, 40-1-60, బెంజ్ సర్కిల్, గ్రాండ్ మోడ్రన్ సూపర్ మార్కెట్ ఎదురుగా, విజయవాడ - 520010 / లేదా **కార్పొరేట్ కార్యాలయం:** ఫ్లాట్ నం.98, ఫేజ్-IV, ఉద్యోగ్ విహార్, గుర్గావ్, హర్యానా వద్ద అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 26.06.2026 — సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
Arcil Premier ARC
నమోదిత కార్యాలయం: బి రుజీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028, టెలిఫోన్: 022-66581300. www.arcil.co.in
CIN -U65999MH2002PLC134884, Website: www.arcil.co.in

డిమాండ్ నోటీస్

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ("చట్టం"గా రిఫర్ చేయబడును) లోని సెక్షన్ 3 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నమోదు అయి మరియు కంపెనీల చట్టం, 1956 క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా ఇన్‌కార్పొరేట్ అయిన **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్** (ఇకముందు "ఎఆర్‌సిఐఎల్"గా రిఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి మరియు ఈ క్రింది తెల్పిన చార్జ్‌లోని తెల్పిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (విఎఫ్ఎస్‌పిఎల్) నుండి రుణం పొందినారు. ఈ క్రింది ఛార్జ్‌లో తెల్పిన రుణ ఖాతాలకు సంబంధించిన ఆర్థిక ఆస్తులను అసలు అయిన రుణదాతలు మరియు ఎఆర్‌సిఐఎల్ వారు స్వీకరించినారు మరియు సెక్యూర్డ్ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 2 తో చదువబడుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ మరియు చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌గా, రుణగ్రహీతలు / సహ రుణగ్రహీతలకు నోటీస్ తేది నుండి 60 రోజులు లోగా నోటీసులలో తెల్పిన బకాయి మొత్తమును మరియు తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కాని సదరు నోటీసును కొద్దిమందికి వివిధ కారణముల వలన బట్వాడా కాలేదు.

ఖాతా నెం.	రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల పేరు	తేది నాటికి / రావలసిన రుణ బకాయి (ఐఎన్ఆర్‌లో)	డిమాండ్ నోటీస్ తేది
0183SB ML01070	హనుమంత్ చిప్పాడ శ్రీమతి సూర్యకాంతం చిప్పాడ	రూ.14,00,652.36/- 03.06.2026	03.06.2026

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్: 63710, నల్లజర్ల మండలం, గ్రామం: ఘంటావారిగూడెం మరియు పంచాయతీ, పెట్రోల్ బంక్ దగ్గర, శ్రీ అనంతపల్లి సబ్-డివిజన్, ఆర్.ఎస్.నం.892, డోర్ నం.6-98, 1742.50 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భూమి యావత్తు. తూర్పు: చిప్పాడ రంగారావు మిగిలిన స్థలం; పడమర: చిప్పాడ ఆనందరావు స్థలం మరియు ఇల్లు; ఉత్తరం: కాలువ; దక్షిణం:పంచాయతీ రోడ్డు.

ప్రదేశం: పశ్చిమగోదావరి-ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి
తేది: 26-06-2026 — అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (సిఐఎల్-2026-011-ట్రస్ట్ యొక్క ట్రస్టీ)

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఎఆర్‌సిఐఎల్)
ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్‌కు ఆర్థిక ఆస్తులకు సంబంధించి ఎఆర్‌సిఐఎల్-ట్రస్ట్- 2026- 010 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న స్థానంలో
ఎఆర్‌సిఐఎల్ కార్యాలయం: బి రుజీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028.
Website: www.arcil.co.in, CIN:U65999MH2002PLC134884

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002లోని రూల్స్ 6, 8 & 9తో చదువబడుతూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 మరియు 9ఎ క్రింద బకాయిలకు సంబంధించి ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు ఐహెరంగ ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)